నేటి మనిషి..!
సమయాన్ని బట్టి మాటను
అవసరాన్ని బట్టి ఆటను
సందర్భాన్ని బట్టి నటనను
పండించగల బహుముఖ
ప్రజ్ఞాశాలి


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 155 గురువారం, 22, 2026 , పేజీలు - 06 వెల : 3/-


## పొరుగు కాలేజీల్లో ఇంటర్ ప్రాక్టికల్స్

**హైదరాబాద్:** రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపంగా మారింది. ప్రాక్టికల్? పరీక్షలకు పొరుగు కాలేజీల బాట పట్టాల్సిన దుస్థితి నెలకొన్నది. రాష్ట్రంలోని 80% ప్రభుత్వ గురుకులాల్లో ప్రాక్టికల్ పరీక్షల సెంటర్లను ఇంటర్‌బోర్డు ఈ ఏడాది తొలగించడమే అందుకు కారణం. బోర్డు నిర్ణయంతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడనుండటంతోపాటు విద్యారు తప్పవని గురుకుల ఉద్యోగ వర్గాలు తెలుపుతున్నాయి. సీసీ కెమెరాలు లేవనే సాకుతో బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం దారుణమని విమర్శిస్తున్నాయి.రవాణా ఖర్చులతో సీసీ కెమెరాలనే ఏర్పాటు చేయవ చ్చని సూచిస్తు న్నారు. తక్షణం సర్కార్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్? అన్ని కలిపి 1,023 గురుకులాలు ఉన్నాయి.

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

● అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం
● గ్రీన్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్



**దావోస్,21 :** ఐరోపా దేశాలపై అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు.

మిగతా2లో...

## జనసేన కార్యకర్త ఇంటికి పవన్

● ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి పరామర్శ ● ప్రమాదబీమా చెక్కు అందచేత



**విజయవాడ, 21 :** రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పార్టీ

మిగతా2లో...

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

● నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్,జనవరి 21 :** శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

మిగతా2లో...

## దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

● వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన ● వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు ● వేయికోట్ల ● పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు ● హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బైజ్ అంగీకారం ● రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



**హైదరాబాద్,జనవరి 21 :** వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం

మిగతా2లో...




## మున్సిపల్ ఎన్నికల వేళ 47 మంది కమిషనర్ల బదిలీ

- తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

**హైదరాబాద్,జనవరి 21 :** మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

- స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం
- మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 21 :** మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేక పోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా

మిగతా2లో...

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

● బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం ● అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
● ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,జనవరి 21 :** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...

## 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

- ఆర్జిత సేవలతో పాటు, విఐపి దర్శనాలు నిలిపివేత



**తిరుమల,జనవరి 21 :** ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహిం చాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ



## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

- అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**జగిత్యాల,జనవరి 21 :** తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మిగతా2లో...

## హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

- దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన



**దావోస్,జనవరి 21 :** ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్–స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్–2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు.

మిగతా2లో...

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

(మొదటి పేజీ తరువాయి)

స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ధి చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంఓయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యు ఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డ్టక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యు ఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

# మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసు కుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్లగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జులు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళనలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు.ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చ లేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాన్నారు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

# మున్సిపల్ ఎన్నికల వేళ

(మొదటి పేజీ తరువాయి)

చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ. ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ. జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ. పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.



# సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

## • హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి 21 :** సీఎం ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నా రు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# జనసేన కార్యకర్త ఇంటికి పవన్

(మొదటి పేజీ తరువాయి)

క్రియాశీల బీమా చెక్‌ను మృతుని కుటుంబానికి స్వయంగా అందజేశారు. ఈ మేరకు ఆయన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామంలో బుధవారం పర్యటించారు. చందు వీర వెంకట వసంతరాయలు ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జీవించి ఉండగానే అవయవదానానికి అంగీకరించారు. ఆయన మరణించినప్పటికీ ఆరుగురిలో సజీవంగా ఉంటారని పవన్ చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహా తాను బాసటగా ఉంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారుపవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, విక్కుర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు.. ఇలావున్నాయి. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం ఉంటుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం తరవాత మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం నిర్వహిసతారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం చేపడతారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చందప్రభ వాహనంతో ముగుస్తుంది.

# హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్ధికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరపున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటపై పోలీసుల మెరుపు దాడులు -- రెండు స్టేషన్ల పరిధిలో 14 మంది అరెస్ట్





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** జిల్లాలో పేకాట వంటి అక్రమ జూద కార్యకలాపాలపై పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జుక్కల్, పిట్లం పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఒకేసారి దాడులు నిర్వహించి మొత్తం 14 మందిని పట్టుకున్నారు.జుక్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డొంగావన్ గ్రామంలో పేకాట ఆడుతున్న 7 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.19,046 నగదు మరియు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నకోడప్పల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న మరో 7 మందిని పట్టుకున్నారు. వీరి నుంచి రూ.18,120 నగదు, 7 మొబైల్ ఫోన్లు మరియు 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"జూదం భవిష్యత్తును పతనం వైపు నడిపిస్తుంది. యువత మరియు ప్రజలు ఇటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. అక్రమ జూద కార్యకలాపాలపై పోలీసుల చర్యలు నిరంతరం కొనసాగుతాయి" అని హెచ్చరించారు.

# గాంధారి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రూ.58 లక్షల నిధులు మంజూరు

**ఎల్లారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.58 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం సంబంధిత ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులతో గాంధారి మార్కెట్ యార్డ్?లో నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతో మార్కెట్ యార్డ్?లో మౌలిక సదుపాయాలు మెరుగుపడి రైతులు, వ్యాపారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడనుందని అధికారులు తెలిపారు.ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ప్రయత్నాల ఫలితంగానే ఈ నిధుల మంజూరు సాధ్యమైందని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం దిశగా చేపడుతున్న చర్యల్లో భాగంగానే మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ నిధుల మంజూరుపై గాంధారి ప్రాంత రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సంబంధిత ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పొతంగల్ 108 అంబులెన్సుకు అకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్




**బాన్సువాడ,జనవరి 21(డిడి9 వార్త):** పోతంగల్ మండల కేంద్రంలో బుధవారం 108 అంబులెన్సును ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సులో నిల్వ ఉంచిన మందులు, వైద్య పరికరాలు, సంబంధిత రికార్డులను క్షుణంగా పరిశీలించారు.అలాగే రోజువారీగా అంబులెన్సుకు వస్తున్న అత్యవసర కేసుల వివరాలను తెలుసుకుంటూ, బాధితులకు అందిస్తున్న చికిత్స విధానాలపై ఈఎంటి కే. నారాయణ, పైలట్ ఎం.డి. కలీంలను అడిగి వివరాలు సేకరించారు. పొతంగల్ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే కేసులకు ఎలాంటి చికిత్స అందిస్తున్నారో పరిశీలించారు.అంబులెన్సులో ఉన్న రికార్డులను సమగ్రంగా పరిశీలించిన జనార్ధన్, మందుల నిల్వను తనిఖీ చేసి కాలం చెల్లిన మందులు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించారు. అత్యవసర కేసులను వెంటనే స్వీకరించి, ఇన్ టైంలో చికిత్స అందేలా, అలాగే బాధితులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని పైలట్, ఈఎంటీకి సూచించారు. అదేవిధంగా అంబులెన్సులో ఉన్న వైద్య పరికరాల పనితీరును కూడా పరిశీలించి, అన్ని పరికరాలు ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు.

# ధ్యానం చేస్తే ఏదైనా సాధించవచ్చు



**ఆదిలాబాద్ బ్యూరో నేరదిగొండ జనవరి 21(డిడి9 వార్త న్యూస్)**
నెరడిగొండ మండలంలోని వాగ్ధారి గ్రామంలో గల శ్రీ సద్గురు పులజిబాబా ఆలయ 23వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమలు నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులజిబాబా చెప్పిన మాట ధ్యానం వల్ల ఏదైనా సాధించొచ్చు అనే మాట నిజమని అన్నారు. 1987 లో కాలినడన పట్నాపూర్ వెళ్లి పులజిబాబాను కలవడానికి వెళ్లడం జరిగిందన్నారు. పులజిబాబా మాటలు విన్నవారు మంచిమార్గాల్లో కొనసాగుతున్నారని అన్నారు. వీరి వెంట సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆడేళ్ళు, సురేందర్, సోయం లక్ష్మణ్, మారుతి, సోమన్న, గోపి గణేష్, శ్రీధర్ రెడ్డి, పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపల్ లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12 వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152, ఎల్లారెడ్డి 24, బాన్సువాడ 39, బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో జజ కెమెరా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే దీమీా 163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగామున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కామారెడ్డి , ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు/కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- షట్టర్లు లేపి దొంగతనాలు - దొంగిలించిన వాహనాలు స్వాధీనం**




**కామారెడ్డి,జనవరి 21(డిడి9 వార్త):**
కామారెడ్డి జిల్లాలో వరుసగా షాపుల షట్టర్లు లేపి దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన అంతర్?రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడించారు.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 8/9-01-2026 న నాలుగు షాపుల షట్టర్లు లేపి దొంగతనాలు జరగడంతో పాటు, రెండు ద్విచక్ర వాహనాలు కూడా దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఏఎస్పీ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ సీఐ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, కామారెడ్డి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్?ను పరిశీలించారు. అలాగే ఇతర సాంకేతిక ఆధారాల ద్వారా నిందితుల కదలికలను గమనించారు.దర్యాప్తులో భాగంగా బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, వారు నలుగురు సభ్యులుగా ఏర్పడిన దొంగల ముఠాకు చెందినవారని వెల్లడైంది.పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, ఈ ముఠా ప్రధానంగా రాత్రి లేదా తెల్లవారుజామున ఎవరూ లేని సమయంలో మెయిన్ రోడ్ల పక్కన ఉన్న తాళం వేసిన షాపులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతోంది. ముందుగా దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ప్రాంతాన్ని రెక్కీ చేసి, ఒకరు లేదా ఇద్దరు కాపలా ఉండగా మిగిలినవారు మాస్కులు, గ్లౌజులు ధరించి ఇనుప రాడ్లతో షట్టర్లను లేపి లోపలికి ప్రవేశిస్తారు. లోపల ఉన్న క్యాష్ డ్రాయర్లు, కౌంటర్లలోని నగదును వేగంగా దొంగిలించి బయటకు వచ్చి ముందుగా సిద్ధంగా ఉంచిన దొంగిలించిన ద్విచక్ర వాహనాలపై పరారవుతారు.వాహనాలను గుర్తుపట్టకుండా ఉండేందుకు నెంబర్ ప్లేట్లు తొలగించడం, పారిపోతున్న సమయంలో పోలీసుల కంటపడితే వాహనాన్ని వదిలేసి గల్లీలు, పొదల మధ్యగా పారిపోవడం, అనంతరం మరో వాహనాన్ని దొంగిలించి తప్పించుకోవడం వంటి పద్ధతులను ముఠా అనుసరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనాల్లో వచ్చిన నగదును ముఠా సభ్యులు సమానంగా పంచుకుని వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని వెల్లడించారు.ఈ ముఠా సభ్యులు గతంలో జగిత్యాల, మెట్పల్లి ప్రాంతాల్లో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల నుంచి దొంగిలించిన ద్విచక్ర వాహనాలు మరియు దొంగతనాలకు ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# బిచ్కుందలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ పూజ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజతో గ్రామంలో పండుగ వాతావరణం










**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ పూజా కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతనంగా ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇకపై పార్టీ కార్యకలాపాలకు కేంద్రబిందువుగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇండ్లకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్ద ముగ్గులు వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బిచ్కుంద మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**జుక్కల్,జనవరి 21(డిడి9 వార్త):**
నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన బీఆర?స్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు సాయిరాం, గోపి నందేవ్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వరుస చేరికలతో బిచ్కుంద మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, రాబోయే బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల విశ్వాసంతోనే పార్టీకి ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు.అనంతరం బిచ్కుందలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, స్థానిక మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో: జనవరి 21 (డిడి9 వార్త న్యూస్)**
అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులలో జనాభాలో అగ్రభాగాన ఉన్న మాదిగలకు 6 రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో అన్ని పార్టీలు బి ఫామ్ లు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం..జనరల్ స్థానాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగల జనాభా ఉంది, ఇట్లాంటి నేపథ్యంలో మాదిగ జాతిని విస్మరించే పార్టీలు రాజకీయంగా తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాము.అన్ని రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గానికి వత్తాసు పలకడం సామాజిక న్యాయానికి తూట్లు పోడవడమేనని, ఇలాంటి రాజకీయ పార్టీలకు మాదిగలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని గుర్తు చేస్తున్నాం.. మాదిగ జాతి అస్తిత్వాన్ని ఉనికిని రాజకీయ ఎదుగుదల శక్తికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఆరేపల్లి గణేష్, జిల్లా



కార్యదర్శి గడి చందా మోహన్, పుల్లూరి రాజన్న, చందల అశోక్, ఉమేష్, పుష్ప, పోచన్న, గంగాధర్, రమేష్, చిన్నయ్య ప్రమోద్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు,

# బీర్కూర్ మంజీరా నది వద్ద అక్రమ ఇసుక రవాణాపై సర్పంచి ఫిర్యాదు



**బాన్సువాడ, జనవరి 21(డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని మంజీరా నది వద్ద మిక్సింగ్ ప్లాంట్ నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని పేర్కొంటూ సర్పంచి ధర్మతేజతో పాటు గ్రామస్తులు తహసిల్దార్?కు ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని వారు కోరారు.అలాగే బీర్కూర్?లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఇసుక సరఫరా లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని గ్రామస్తులు తెలిపారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకుని, నిర్మాణాలకు అవసరమైన ఇసుకను చట్టబద్ధంగా అందించాలని తహసిల్దార్?ను కోరారు.ఈ కార్యక్రమంలో పోగు పాండు,వడ్ల బస్వారాజ్,పురుగొండ గ్రామస్థులు పాల్గొన్నారు.

# విబీ జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**- గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని గ్రామ సభలలో తీర్మానం చేయాలి**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి 21 (డిడి9 వార్త న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా డీసీసి కార్యాలయం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశం తో గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో మహాత్మా గాంధీ జి పేరు తొలగించడం అన్యాయం అని, గతం లో ఈ చట్టం ద్వారా వంద రోజుల పని హక్కు ఉండేదని కాని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీబీ జి రామ్ జి పథకం ద్వారా కేంద్రం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తే నే పని ఉంటుందని,ఉపాధి హామీ పథకం పాత చట్టం లో వంద శాతం కేంద్రం నిధులు ఇచ్చేదని ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం తన వాటాని తగ్గించుకొని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వేయడం వలన నిధుల కొరత తో పనులు ఆగిపోయి గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారుఈ నేపథ్యం లో ఏఐసీసీ “మన్ రేగా బచావో సంగ్రామ్” ఉద్యమ పిలుపు లో భాగంగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే జాతీయఉపాధి హామీ చట్టాన్ని గాంధీ జి పేరును యాదవిధిగా కొనసాగించాలని చట్టాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ లిజనవరి 26 గణతంత్ర దినోత్సవం



నాడు గ్రామ సభలలో తీర్మానం చేయాలనీ ఈ కార్యక్రమం లో ప్రతి నియోజకవర్గం ఇంచార్జిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కచ్చితం ఈ కార్యక్రమం లో పాల్గొనాలని టీపీసీసీ నాయకత్వం ఆదేశించిందని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ డీసీసీబీ చైర్మెన్ ఆడ్డీ భోజ రెడ్డి , కిసాన్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్యూరిటీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గుడిపెల్లి నగేష్ , అక్తర్ ఖాన్ , రహీం గారి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం మినీ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మార్కవుట్, బేస్ లెవల్, రూఫ్ లెవల్, స్లాబ్ లెవల్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిజాంసాగర్, గాంధారి, బాన్సువాడ, పెద్దకొడపగల్, పిట్లం మండలాలతో పాటు కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. మండలాలు, మున్సిపాలిటీల వారీగా మార్కవుట్, దీూ, ూా, స్లాబ్ స్థాయిల్లో జరిగిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యం వహించిన పక్షంలో బాధ్యత తప్పదని అధికారులను హెచ్చరించారు.సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డీపీఓ మురళీతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026

**-కామారెడ్డిలో పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు**





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. చిన్న మల్లరెడ్డి, తాడ్వాయి మరియు డొంగ్లీ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాపరిషత్ ఉన్నత బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు, డొంగ్లీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు ఇందులో భాగమయ్యాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్, మధుకర్?లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి చేర్చే ‘గోల్డెన్ అవర్’ అత్యంత కీలకమైనదని వివరించారు.అలాగే విద్యార్థులు ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాలు గురించి విద్యార్థులకు వివరించారు.రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని అధికారులు సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**- క్రికెట్ ఫైనల్‌లో నసురుల్లాబాద్ టీమ్ విజేత**





**బాన్సువాడ,జనవరి 21(డిడి9 వార్త):**
క్రీడలతోనే శారీరకంగా, మానసికంగా ఉల్లాసం కలుగుతుందని నసురుల్లాబాద్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, ఎస్సై రాఘవేంద్ర అన్నారు.నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని సుందరయ్య గ్రౌండ్‌లో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గత 11 రోజులుగా ఎన్?పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా కొనసాగింది. బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్?లో నసురుల్లాబాద్, బాన్సువాడ జట్లు తలపడగా నసురుల్లాబాద్ క్రికెట్ జట్టు విజయం సాధించింది.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్?లో గెలుపొందిన నసురుల్లాబాద్ జట్టుకు రూ.22,000 నగదు పురస్కారం, రెండో స్థానంలో నిలిచిన బాన్సువాడ జట్టుకు రూ.15,000 నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో పాల్గొ నాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు విశేష ప్రోత్సాహం అందిస్తోందని, ఇటీవలే సీఎం కప్ పోటీలు నిర్వహించ నున్నట్లు గుర్తుచేశారు.ఎ న్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సహకరిం చిన దాతలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందు పటేల్, మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, ఐనాల లింగం, దాతలు ఖలీల్, హైమద్, షేక్ మహెబూబ్, జర్నలిస్టు అన్వర్, నిర్వాహకులు దీపక్ గౌడ్, ఐనాల పవన్, మనీష్ గౌడ్, మహబూబ్, వాలంటీర్లు అక్షిత్ గౌడ్, సోయబ్, షేక్ అయన్, ఎంపైర్లు మనోజ్, కపిల్, ఓంకార్, ఐనాల శివ పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ప్రారంభం




**హైదరాబాద్,జనవరి 21, (డిడి9వార్త న్యూస్ ):-**
కర్రెగుట్టల్లో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ప్రారంభంతెలంగాణ : మావోయిస్టులకు కంచుకోటగా మారిన కర్రె గుట్టలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. వాజేడు మండలం మురుమూరు గ్రామం నుంచి సుమారు 15 కిలోమీటర్ల గుట్టలు, లోయలను చదును చేస్తూ కర్రెగుట్టల్లోని పామునూర్ గ్రామం వద్దకు రహదారి నిర్మించారు. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్‌ను సౌత్‌సెక్టార్ ఐజీ విక్రమ్ ప్రారంభించారు. కర్రెగుట్టలో బేస్‌క్యాంప్‌ను ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణ -- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని కర్రెగుట్టలపై ఏర్పాటు చేసిన మొదటి బేస్ క్యాంపు ఇదేనని ఐజీ విక్రమ్ తెలిపారు.

# దోమకొండ ఠాణాలో ఆకస్మిక తనిఖీ

**- ఫోన్ చేస్తే బాధితుల వద్దకే పోలీస్ -- నూతన విధానం ప్రారంభం**







**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్?ను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్?లోని రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించి క్రమశిక్షణపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మరింత సమీపంగా, వేగవంతమైన సేవలందించేందుకు "ఫోన్ చేస్తే బాధితుల వద్దకే పోలీస్" అనే నూతన విధానాన్ని ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ విధానం ద్వారా ఇకపై బాధితులు పోలీస్ స్టేషన్?కు రావాల్సిన అవసరం లేకుండా, వారి నివాసం వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే అక్కడికక్కడే ఎఫ్?.ఐ.ఆర్ నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ విధానం ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచి, న్యాయాన్ని త్వరగా అందించడంలో కీలకంగా నిలుస్తుందని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, పీపుల్ – పోలీస్ భావనతో సేవలు అందిస్తామని ఆయన తెలిపారు.

# జనరల్ సీట్లలో 50% బీసీలకే ఇవ్వాలి

- **పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు బీసీ సంఘాల విజ్ఞప్తి**
- **జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరగాలి**
- **నిజామాబాద్‌లో కలిసిన జిల్లా నేతలు**



**నిజామాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్? మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రస్తుతం ఉన్న 32 శాతం రిజర్వేషన్లు ఏమాత్రం సరిపోవని పేర్కొన్నారు. ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని భావించినా, కొందరు బీసీ వ్యతిరేకులు కోర్టుకు వెళ్లడం వల్ల ఆ ప్రక్రియకు ఆటంకం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ జనరల్ స్థానాల్లో సగం సీట్లను బీసీలకే కేటాయించాలని కోరారు. బీసీల సమస్యలను సావధానంగా విన్న మహేష్? కుమార్ గౌడ్, పార్టీ పరంగా తగిన గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో నాయకులు కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్రకాంత్, సాయి బసవ, బాలన్న తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన అదనపు కలెక్టర్ వద్ద రూ. 7.69 కోట్లు అక్రమ ఆస్తులున్నట్లు గుర్తింపు

**హైదరాబాద్ :** పాఠశాలకు అనుమతి విషయంలో గత నెల రూ. 60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి ( ) పట్టుబడి సస్పెన్షన్?కు గురైన వెంకట్ రెడ్డి ( నివాసాల్లో ఏసీబీ అధికారులు భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే ఆరోపణలతో వెంకట్‌రెడ్డి నివాసాల్లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.నల్గొండ, మిర్యాలగూడ ,హైదరాబాద్?లోని ఆయన ఇళ్లతో పాటు బంధువుల నివాసాల్లోనూ సోదాలు చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. రూ.4.65 కోట్ల విలువైన విల్లా, ఒక ప్లాట్?ను , రూ.60 లక్షల విలువ గల ఒక కమర్షియల్ షాప్ ఉన్నట్లు గుర్తించామని వివరించారు. రూ.65 లక్షల విలువైన 8 ఓపెన్? ప్లాట్లు, రూ.50 లక్షల విలువ గల 14.25 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు లభించిన డ్యాక్యుమెంట్ల ద్వారా గుర్తించామని తెలిపారు.అదే విధంగా రూ.30 లక్షల నగదు, రూ.44 లక్షల బ్యాంక్? బ్యాలెన్స్?, రూ.11 లక్షల హౌజ్?హోల్డ్? ఆర్టికల్స్?, రూ.40 లక్షల విలువగల వాహనాలు, రూ.4.35 లక్షల బంగారు ఆభరణాలున్నట్లు గుర్తించామని వెల్లడించారు. వీటి మొత్తం విలువ రూ.7.69 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా గుర్తించామని చెప్పారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోరిజర్వేషన్,జనరల్ స్థానాల్లో పార్టీలన్ని మాదిగలకుప్రాధాన్యత కల్పించాలి.

**--ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**బజార్ హత్నూర్, జనవరి, 21(డిడి9వార్త న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 18 వార్డు,రణదీవ్య నగర్లో బుధవారం రోజు ఎమ్మార్పీఎస్ సమావేశం జరిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లిమల్లేష్ మాదిగ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డుల లో జనాభాలో అగ్రభాగాన ఉన్న మాదిగలకు 6 రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో అన్ని పార్టీలు బి ఫామ్ లు కేటాయించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జనరల్ స్థానాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగల జనాభా ఉంది, ఇలాంటి పరిస్థితి లో మాదిగ జాతిని విస్మరించే పార్టీలు రాజకీయంగా తగు మూల్యం చెల్లించు కోవల్సిన సందర్భం తెచ్చుకోకూడదని ఆయన తెలిపారు.అన్ని రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గానికి వత్తాసు పలకడం సామాజిక న్యాయానికి తూట్లు పోడవడమేనని, ఇలాంటి రాజకీయ పార్టీలకు మాదిగలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదనిగుర్తు చేస్తున్నామన్నారు.మాదిగ జాతి అస్తిత్వాన్ని ఉనికిని రాజకీయ ఎదుగుదల శక్తికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఆరేపల్లి గణేష్, జిల్లా కార్యదర్శి గడి చందామోహన్, పుల్లూరి రాజన్న, చందల అశోక్, ఉమేష్, పుష్ప, పోచన్న, గంగాధర్, రమేష్, చిన్నయ్య ప్రమోద్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# చించోలి మాజీ సర్పంచ్‌పై నిధుల దుర్వినియోగ ఆరోపణలు

- **జిల్లా కలెక్టర్, డీపీఓకు గ్రామస్థుడి ఫిర్యాదు**
- **గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్, కార్యదర్శిని విచారించిన డీఎల్పీఓ ప్రసాద్**





**బాన్సువాడ, జనవరి 21(డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెరిక అంబయ్య గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారంటూ అదే గ్రామానికి చెందిన కిషన్ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్?తో పాటు జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)కి ఇటీవల ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన బాన్సువాడ డీఎల్పీఓ ప్రసాద్ చించోలి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెరిక అంబయ్యను, అలాగే అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్?ను విచారించారు.గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ఖర్చు వివరాలు, బిల్లులు, రికార్డులను పరిశీలించిన అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని డీఎల్పీఓ తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ ఘటన చించోలి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# పోస్టల్ శాఖ లో ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్!



**హైదరాబాద్:జనవరి 21(డిడి9 వార్త న్యూస్):**
భారతీయ తపాల శాఖ దేశవ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవక్, పోస్టుల భర్తీకి తపాలా శాఖలో 28,740 ఉద్యోగాలకు నోటిఫికే షన్ వెలువడనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన గ్రామీణ డాక్ సేవక్, అధికారిక నోటిఫికే షన్ 2026 జనవరి 31,న విడుదల చేయనుంది.ఈ నోటిఫికేషన్? కింద భారత తపాలా శాఖలోని నాన్-బ్రాంచ్ పోస్టాఫీసుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తారు. ఇందులో గ్రామ స్థాయి ఉద్యోగులు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్? వంటి పోస్టులు కూడా ఉన్నాయి. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పోస్ట్?మ్యాన్ పోస్టులను భర్తీ చేస్తారు. ఇందులో మొత్తం 28,740 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉంది. ఈ ఉద్యోగాలకు తపాలా శాఖ అధికారిక ప్రకటన జనవరి 31న విడుదల చేయనుంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి 18 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపు వయస్సు ఉండాలి. షెడ్యూల్డ్ కులం (రాజ) కు 5 సంవత్సరాలు, షెడ్యూల్డ్ తెగ (రా) కు 5 సంవత్సరాలు, ఇతర వెనుకబడిన తరగతులకు 3 సంవత్సరాలు, వికలాంగుల కు 10 సంవత్సరాలు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంది.అలాగే కేవలం పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే తుది ఎంపిక ఉంటుంది. అంటే ఎలాంటి రాత పరీక్ష ఉండబోదన్న మాట.10వ తరగతిలో పొం దిన మార్కుల మెరిట్ జాబితా ఆధారంగా ఎంపిక చేయబడుతుంది. అలాగే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారు స్థానిక భాష ను రాయడం, మాట్లా డటం తెలిసి ఉండాలి. ద్విచక్ర వాహనం అంటే బైక్ నడపడం లేదా సైకిల్ తొక్కడం వచ్చి ఉండాలి.

# కామారెడ్డిలో యస్.యస్.ఎఫ్.పీ పై అవగాహన కార్యక్రమం

- **డీఎం హెచ్ఓ డా. దివ్య రణ్‌వాల్కర్ అధ్యక్షతన ఐడిఓసి లో శిక్షణ**





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త) :**
కామారెడ్డి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో బుధవారం సూపర్వైజ్డ్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎం ఒ హెచ్?ఓ) డా. దివ్య రణ్?వాల్కర్ అధ్యక్షత వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పీహెచ్?సీ మెడికల్ ఆఫీసర్లు, ఆర్?బీఎస్?కే మెడికల్ ఆఫీసర్లు, అలాగే ఏఏఎం కేంద్రాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హాజరయ్యారు. యూనిసెఫ్ హైదరాబాద్ కార్యాలయ న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డా. ఖ్యాతి తివారి, డా. సౌజన్య ఈ కార్యక్రమంలో శిక్షణ అందించారు.ఈ సందర్భంగా యస్.యస్.ఎఫ్.పీ అమలు విధానం, కార్యక్రమ పర్యవేక్షణ తీరుతెన్నులు, పిల్లల పోషక స్థితిని మెరుగుపరచడంలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది కీలక పాత్రపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా కమ్యూనిటీ స్థాయిలో సప్లిమెంటరీ ఫీడింగ్ సేవలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చని వక్తలు వివరించారు.అలాగే కార్యక్రమ అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలు, నివేదికల నిర్వహణ, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేసి, జిల్లా వ్యాప్తంగా యస్.యస్.ఎఫ్.పీ మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలు, దిశానిర్దేశాలు ఇచ్చారు.

# మరోసారి బయటపడ్డ పాక్ నీచబుద్ధి!



**హైదరాబాద్:జనవరి 21(డిడి9వార్త న్యూస్):-**
ఉత్తర కాశ్మీర్ కుప్వారా జిల్లా కేరన్ సెక్టార్‌లో నియం త్రణ రేఖ వెంట భారత, పాకిస్థాన్ సైన్యాల మధ్య కాల్పులు జరిగాయి. గత రాత్రి ఈ కాల్పులుచోటుచేసుకున్నాయని రక్షణ వర్గాలు తెలిపాయి. సరిహద్దు భద్రతను బలోపే తం చేయాలనే ఉద్దేశంతో నియంత్రణ రేఖ వెంట బ్లైండ్ స్పాట్‌లను తొలగించేం దుకు కేరన్ బాలా ప్రాంతంలో 6 రాష్ట్రీ య రైఫిల్స్ దళాలు అధు నాతన నిఘా కెమెరాలను అమర్చుతున్న సమయం లో ఈ ఘటన జరిగింది.నిఘా కెమెరాల ఏర్పాటు ను అడ్డుకునేందుకు పాకిస్థాన్ దళాలు 2 రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం. దీనికి ప్రతిగా భారత సైన్యం ఒక రౌండ్? కాల్పులు చేపట్టింది, ప్రాణ నష్టం ఏమన్నా జరిగిందా అన్న సమాచారం అందలేదు. ఈ కాల్పులుపాక్ నుంచి చొరబాటు ప్రయత్నానికి దారి మళ్లించే యత్నమై ఉండవచ్చన్న అనుమానం తో భారత సైన్యం దట్టమైన అటవీప్రాంతంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. చలికాలంలో చొరబాటుకు వీలున్న మార్గాల్లో నిఘా కోసం సాంకేతిక పర్య వేక్షణ సాధనాలను నవీకరిస్తూ సెక్టార్ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. పాకిస్థాన్ సైన్యం ఇటీవల మళ్లీ సరిహద్దు ప్రాంతాల్లోకి డ్రోన్లను పంపుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత మళ్లీ ఇప్పుడు పాక్ ఇటువంటి ఘటనలకు పాల్పడుతుండడం గమనార్హం.

# పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు**





**కామారెడ్డి, జనవరి 21(డిడి9 వార్త):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పాఠశాలల టాయిలెట్ల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ పాఠశాల వద్ద టాయిలెట్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని వెంటనే సేకరించి, వారం లోగా వంద శాతం మార్కవుట్ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మార్కవుట్ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలలో విద్యార్థులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పనుల నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో ప్రతి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ల నిర్మాణ పురోగతి, వినియోగం, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఎక్కడైనా టాయిలెట్ల నిర్మాణం పూర్తికాని పాఠశాలలు ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు.విద్యార్థులకు పరి శుభ్రమైన వాతావరణంలో విద్య అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్?డీఓ సురేందర్, డీఈఓ రాజు, డీఈలు, ఏఈలు, ఈఈలు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :**



పదవ తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న విశ్లేషణాత్మక నైపుణ్యాలను వెలికితీయడానికి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీలు ఎంతగానో దోహదపడతాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం బోధన్ పట్టణంలోని డిప్యూటీ విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన పదవ తరగతి మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల అకడమిక్ సామర్థ్యానికి అద్దం పట్టింది. బోధన్ పట్టణం మరియు మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లీష్ మీడియంలకు చెందిన 45 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఆబ్జెక్టివ్ విధానంలో ఒక గంట పాటు నిర్వహించిన ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల్లోని విశ్లేషణాత్మక ఆలోచనలను, సబ్జెక్టుపై పట్టును అంచనా వేశారు. పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తెలుగు మీడియంలో పీ.కవిత, జీ.సింధు, శుద్ధోధన్, అక్షయ, ఇంగ్లీష్ మీడియంలో ఎం.జాహ్నవి, రహిమాన్ అలీ, శృతిలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు మండల విద్యాధికారి ఏ.నాగయ్య, రాకాసిపేట జీహెచ్?ఎస్ (జేసీ) ఎస్?టియు అధ్యక్షులు ఎన్.సంజీవ్ కుమార్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ భావనను పెంచడంతో పాటు, విషయాలపై లోతైన అవగాహన కల్పించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ స్టడీస్ ఫోరం బోధన్ శాఖ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు పద్మజ్యోతి, రాజన్న, శంకర్, కిషోర్, ఉమారాణి తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# బాన్సువాడలో మార్కండేయ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి











**బాన్సువాడ,జనవరి 21(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలో మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం కులస్తులు ఏర్పాటు చేసిన మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని రామాలయంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు.తదుపరి బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 3వ వార్డు, 17వ వార్డుల్లో పర్యటించిన పోచారం శ్రీనివాసరెడ్డి గారు, అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో బాన్సువాడ పట్టణాన్ని సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బాధ్యతతో పని చేసే ప్రతినిధులను ఎన్నుకుంటే, రాష్ట్రంలోనే బాన్సువాడ పట్టణం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :**



రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సై మహేష్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బోధన్ బస్టాండ్ ఆవరణలో వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ.. వాహనదారులు అతివేగం, అజాగ్రత్తతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని హెచ్చరించారు. తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ పండరి, ట్రాఫిక్ సిబ్బంది వినోద్, చందర్ మరియు స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

# బాల్కొండలో అభివృద్ధి పనుల జోరు

**- పలు ప్రాజెక్టులకు మంత్రి సీతక్క శంకుస్థాపన**
**- భీంగల్? మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లకు పైగా నిధులు**
**- మహిళలందరినీ కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**









**నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :** రాష్ట్రంలోని గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీంగల్, మేండోరా మండలాల్లో ఆమె విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భీంగల్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన కోసం భారీగా నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. టీయూఎఫ్ డీసి ద్వారా రూ. 11.5 కోట్లు, అమృత్ 2.0 పథకం కింద రూ. 25 కోట్లు, నగరాభివృద్ధి నిధుల నుంచి రూ. 15 కోట్లను రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా పనుల కోసం కేటాయించినట్లు వెల్లడించారు. మేండోరా మండలంలోని సావెల్–తడపాకల్ రహదారికి రూ. 2.14 కోట్లు, మెండోరా–సర్సాపూర్ రహదారికి రూ. 1.85 కోట్ల సీఆర్?ఆర్? నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆమె భూమిపూజ చేశారు. అనంతరం భీంగల్?లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. మహిళా సంఘాల సభ్యులకు రూ. 10 లక్షల బీమా, రూ. 2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తాం అని ఆమె హామీ ఇచ్చారు. సున్నా వడ్డీకే రుణాలు అందిస్తూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారుు్డి

# ప్రజాస్వామ్య వ్యవస్థకు దర్పణం మాక్ పార్లమెంట్

**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :**




ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంట్ పనితీరు, ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయో విద్యార్థులు కళ్లకు కట్టారు. మండలంలోని అమ్దాపూర్ పీఎంశ్రీ జడ్పీహెచ?స్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాక్ పార్లమెంట్ ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, ప్రధాని, మంత్రులు మరియు ప్రతిపక్ష నాయకుల పాత్రల్లో పరకాయ ప్రవేశం చేశారు. సభలో బిల్లుల ప్రవేశం, ప్రశ్నోత్తరాల సమయం, ప్రతిపక్షాల విమర్శలు మరియు మంత్రుల సమాధానాలతో కూడిన చర్చలు నిజమైన పార్లమెంట్?ను తలపించాయి. సమకాలీన సమస్యలపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు వారిలోని వాక్పటుత్వాన్ని, రాజకీయ అవగాహనను చాటిచెప్పాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య కుమార్ మాట్లాడుతూ.. దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంట్ పనితీరుపై, ప్రజాస్వామ్య విలువలు మరియు బాధ్యతలపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా చేరుకుందాం

**రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన మంత్రి సీతక్క**
**జాగిర్యాల్ ఆ రోడ్డు నుంచి బడా భీంగల్ వరకు బైక్ ర్యాలీ**
**హెల్మెట్ ధరించడం ప్రాణరక్ష అని వెల్లడి**





**నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త) :** మీ ప్రయాణం సురక్షితంగా సాగాలి.. మీరు క్షేమంగా ఇంటికి చేరాలి అన్న నినాదంతో పోలీసు శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క పాల్గొన్నారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గ పర్యటనలో భాగంగా జాగిర్యాల్ ఎక్స్ రోడ్డు నుంచి బడా భీమ్గల్ రోడ్డు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించి, స్వయంగా అందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విస్మరించడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టును తప్పనిసరిగా ధరించాలి. డ్రంకన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటివి ప్రాణాల మీదకు తెస్తాయి. ట్రాఫిక్ రూల్స్ పాటించడం అంటే మన ప్రాణాలను మనం కాపాడుకోవడమే అని హితవు పలికారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సుమారు 200 మంది వాహనదారులతో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, భీంగల్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, అనిల్ రెడ్డి, రాము మరియు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలతో పాటు సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ అవగాహన సదస్సు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

# ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కళ్యాణ లక్ష్మి : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 21(డీడీ9 వార్త):** పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళు భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం రెంజల్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు తావులేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతా యని హామీ ఇచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఒక పెద్ద అండగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోం దని ఆయన పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం తమకు చేస్తున్న సహాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

